మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

శనివారం
26 సెప్టెంబర్ 2026

పేజీలు : 6

@mvaartanews

www.mivaartanews.com


# నేలకొండపల్లిలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు..

- చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన బీజేపీ నేతలు..
- అంత్యోదయ స్ఫూర్తితోనే మోడీ పాలన:
- మాజీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి ఇంగువ రామకృష్ణ శర్మ..

**నేలకొండపల్లి, సెప్టెంబర్:25 మీ వార్త ఆర్ సి**

భారతీయ జనసంఘ్ సిద్ధాంతకర్త, ఏకాత్మతా మానవ తావాద ప్రతిపాదకుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను నేలకొండపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో,గత అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన ఇంగువ రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఇంగువ రామకృష్ణ మాట్లాడుతూ. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు అందాలనే లక్ష్యంతో 'అంత్యోదయ' స్ఫూర్తిని దేశానికి అందించిన మహనీయుడు పండిట్ దీన్ దయాళ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే నేడు దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేస్తూ మోడీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని, అందుకే నేడు ప్రపంచ దేశాలన్నీ నరేంద్ర మోడీని 'విశ్వగురువు'గా కొనియాడుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా రాష్ట్ర ఈసీ సభ్యులు షేక్ షర్ఫుద్దీన్,బీజేపీ మండల నాయకులు మల్లెబోయిన గోవిందరావు, పురాణం దివాకర్, భాజా రామకృష్ణ, నున్న వెంకయ్య, సురేపల్లి జ్ఞాన రత్నం, రావెళ్ల మురళి,పిట్టల సూరిబాబు,సురేపల్లి అనసూయమ్మ, ధారావత్ వీరు నాయక్,ఏపూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్ధన మందిరాలు సమాజ సంస్కరణ మానవాళి సంక్షేమానికి కేంద్రాలుగా మారాలి.

- షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్.

**కొత్తగూడెం సెప్టెంబర్ 25 మీ వార్త ఆర్ సి**

మసీదులు అంటే కేవలం నమాజ్ ఆచరించే స్థలాలు మాత్రమే కాదని, మానవ సమస్యల పరిష్కారానికి కేంద్రాలు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా లక్ష్మీ దేవి పల్లి లోని "మస్జిద్ ఎ అక్సా" జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ..ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలం లో మసీదులు మానవ సంక్షేమ పథకాలకు కేంద్రాలుగా ఉండేవని, 1450 సంవత్సరాల క్రితం అనాథల, వితంతుల, అవసరాలు తీర్చే విధంగా కృషి చేశారు అని, ముఖ్యంగా చదువు సంస్కారం నేర్పించే ఏర్పాటు ఉండేదని అన్నారు. రాను రాను మస్జిద్ అంటే కేవలం ముస్లిం లు నమాజ్ ఆచరించే ప్రదేశాలుగా మారిపోవడం విచారకరం అన్నారు. ప్రవక్త ముహమ్మద్ కాలం లో అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి మదీనా లోని "మస్జిద్ ఎ నబవీ " కు వచ్చేవారిని గుర్తుచేసారు. ఖురాన్ మరియు ప్రవక్త ముహమ్మద్ బోధనలు మానవాళికి సంస్కరణ, వారి అవసరాలను తీర్చడం దైవారాధన గా పేర్కొన్నాయని అన్నారు. నేల మీద ఉన్న వారిని కరుణించు. నింగి లో ఉన్నవాడు అంటే దైవం నిన్ను కరుణిస్తాడు. అనాథల, వితంతువుల, అగత్యపరుల సేవ, పగలంతా ఉపవాసం, రాత్రంతా జాగరణ, మంచిని పెంచడానికి చెడును నివారించడానికి దైవ మార్గం లో జిహాద్ చేయడం లాంటిది అని చెప్పి మానవ సేవే మాధవ సేవ అని చాటారు ప్రవక్త ముహమ్మద్.





ఈ సృష్టి సమతుల్యత దెబ్బతీయకండి అన్న ఖురాన్ వాక్యం పర్యావరణ పరిరక్షణ ను ప్రేరేపిస్తుంది.
ఒక మనిషి ప్రాణం కాపాడితే, యావత్ మానవాళి ప్రాణాలు కాపాడినట్లు అన్న అల్లాహ్ ఆదేశం, రక్త దానం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు ఇతర వైద్య సేవలు అందించడాన్ని ప్రేరణ అన్నారు.
ప్రార్ధన మందిరాలలో యువతకు జ్ఞానార్జన కోసం లైబ్రరీ, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు గా, వృత్తి శిక్షణ కేంద్రాలు గా, ప్రతి మూడు నెలలకోసారి రక్త దానం, హెల్త్ క్యాంపులు నిర్వహించి పేదలకు ఉచిత వైద్య సేవ చేసే కేంద్రాలుగా మార్చాలని కోరారు.
ఇటీవల ఢిల్లీ జామ మస్జిద్ లో ఇద్దరు యువకులు ఒక బాలిక వైద్య ఖర్చుల నిమిత్తం 6 కోట్ల 30 లక్షలు సమకూర్చారు. కుల మతాలకు అతీతంగా ఇలాంటి కార్యక్రమాలు సమాజం లో శాంతి సామరస్యానికి నిలయాలు గా నిలుస్తాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో మౌలానా అన్వర్ సాబ్, రీయాజ్, చాంద్ పాషా, ఇమామ్ షరీఫ్, అహ్మద్ షరీఫ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు పర్యటన

- జేసీబీలతో మురుగునీరు, వరద నీటి ప్రవాహానికి అడ్డంకుల తొలగింపు
-- ఎస్టీ హాస్టల్ నందు ఇంకుడు గుంత పనులకు శ్రీకారం





**దమ్మపేట సెప్టెంబర్ 25 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో ఏర్పడిన నీటి ప్రవాహం, ముంపు పరిస్థితులను గ్రామ సర్పంచ్ పగడాల రమాదేవి--రాంబాబు స్వయంగా పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి, చెత్తాచెదారం తదితరాలను జేసీబీల సహాయంతో తొలగించి, నీరు సజావుగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు ఏర్పడకుండా డ్రైనేజీ మార్గాలను పరిశీలించి అవసరమైన చోట్ల శుభ్రపరిచే పనులు చేపట్టారు. అదేవిధంగా దమ్మపేట ఎస్టీ హాస్టల్ వసతి గృహం పరిసరాల్లో వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మళ్లించే ఉద్దేశంతో ఇంకుడు గుంత తవ్వకం పనులను ప్రారంభించారు. వర్షపు నీటిని వృథాగా బయటకు వెళ్లకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భవిష్యత్‌లో నీటి లభ్యత పెంపొందించేందుకు ఇది దోహదపడుతుందని వారు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, అవసరమైన చోట్ల తక్షణమే స్పందిస్తూ గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ దంపతులు పేర్కొన్నారు. వర్షాకాలంలో ప్రజల భద్రత, పారిశుధ్యం, నీటి పారుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగో శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది.

## లికంపగూడెం క్రాస్ రోడ్ నుంచి ములకలపల్లి వరకు ప్రత్యామ్నాయ రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



**ములకలపల్లి సెప్టెంబర్ 25 మీ వార్తా ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ములకలపల్లి సమీపంలో తుఫాన్ కారణంగా బ్రిడ్జ్ కూలిపోవడంతో ప్రత్యామ్నాయంగా కంపగూడెం క్రాస్ రోడ్ నుండి ములకలపల్లి చేరుకునేలా రహదారి ని సిద్ధం చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో జరుగుతున్న పనులను పరిశీలించి మండల కేంద్రంలో వినాయక చవితి నేపథ్యంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి పూజ కార్యక్రమం అన్నసంతర్పణలలో పాల్గొన్నారు. అనంతరం పంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అయిత లలిత గారికి మంజూరైన చెక్కును వారి స్వగృహంలో అందించారు అనంతరం రాజుపేట లో అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న జర్పుల రాములమ్మని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. తన ద్వారా మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మూగ జీవి కి చికిత్స చేసిన వెటర్నరీ డాక్టర్ రామ్ మరియు సిబ్బంది.

**తల్లాడ సెప్టెంబర్ 25 మీ వార్త:**



శుక్రవారం ఉదయం సుమారు 10.30 కి తల్లాడ బస్టాండ్ ఎదురుగ కొత్తగూడెం రోడ్డు లో అపోలో మెడికల్ షాప్ ఎదురుగ గెద దూడ కాలుకి దెబ్బ తగిలి రక్తం బాగా కారిపోతుంది. ఈ సంఘటన చూసిన మీ వార్త రిపోర్టర్ మట్టా. మధుసూదన్ రావు వెంటనే తల్లాడ వెటర్నరీ హాస్పిటల్ కి వెళ్లి విషయం చెప్పిన వెంటనే వెటర్నరీ డాక్టర్ రామ్ మరియు సిబ్బంది గిరిప్రసాద్ నాగరాజు వెంటనే ఆ మూగ జీవి దగ్గరికి వచ్చారు వెంటనే కాలు విరిగింది అని కట్టు కట్టి ఇంజక్షన్లు చేశారు ఆ మూగ జీవి తల్లాడ నివాసి నరాల. గోపాలరెడ్డి ది అని తెలిసి ఆ వ్యక్తి సంఘటన స్థలానికి చేరుకొని డాక్టర్ రామ్ కి మరియు సిబ్బంది కిమరియు సమాచారం అందించి వారిని తీసుకొని వచ్చిన మీ వార్త రిపోర్ట్ మట్టా. మధుసూదన్ రావు ని ప్రశాంసించారు.

## జయలక్ష్మి పురంలో పోషణ మాసం కార్యక్రమం.

**సత్తుపల్లి సెప్టెంబర్ 25 మీ వార్త అర్ సి:**




వేంసూర్ మండలం, జయలక్ష్మి పురం, కొండగట్ల పోషణ మాసంలోసందర్భంగా, జయలక్ష్మిపురం కొండగట్ల, అంగన్వాడీ కేంద్రాల్లో కార్యక్రమం నిర్వహించనున్నది ఈ కార్యక్రమంలో భాగంగా జయలక్ష్మిపురం సర్పంచ్ అయినటువంటి గడిపర్తి శ్రీనివాస్ రావు వైయస్ సర్పంచ్ నకరికంటూ జయరాజు మరియు వార్డు మెంబర్లు నల్లగట్ల ప్రమీల వేల్పుల భూలక్ష్మి మార్కెట్ యార్డ్ నెంబరు వేముల చిట్టమ్మ హాజరైనారు పోషకాహారం యొక్క ఆవశ్యకతను గురించి వివరించండి మరియు ఐదుగురు చిన్నారులకు అక్షరాభ్యాస నిర్వహించనైనది మరియు అదే విధంగా కొండగట్ల సర్పంచ్ కారుమంచి రజిని అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించనైనది అదేవిధంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ గంగాజలం స్కూల్ టీచర్స్ త్రివేణి ప్రీ ప్రైమరీ స్కూల్ టీచర్స్ కే, త్రివేణి మరియు అంగన్వాడీ టీచర్లు రజిత ఇందిరా కరుణ రాహేలు, ఆయా సుజాత బేబీ ఆశలు,కమల, సీత, తల్లిదండ్రులు హాజరైనారు.

## రైతుల హక్కులు పరిరక్షణ కోసం విశాల ఉద్యమం.

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ.

**కామేపల్లి సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి:**



రైతుల హక్కులు పరిరక్షణ కోసం విశాల ఉద్యమం కొనసాగుతోంది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ అన్నారు. శుక్రవారం కామేపల్లి మండలం లోని అడవి మద్దులపల్లి,కెప్టెన్ బంజర గ్రామాల్లో జరిగిన రైతు సభలో బొంతు రాంబాబు, దుగ్గి కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డిజిటలీకరణ పేరుతో అటవీ భూములు, అసైన్డ్ భూములు,పట్టా లేకుండా ఉన్న సాగు భూములకు డిజిటల్ పేరు తో గుర్తింపు లేకుండా చేయడం ద్వారా రైతుల హక్కులు నిరకారణ జరుగుతుంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం 22 ఎ జాబితాలో సాగు భూములు నమోదు చేసి రైతులకు హక్కులు లేకుండా చేస్తుంది అని అన్నారు.భూమి పై రైతులు హక్కులు పరిరక్షణ కోసం విశాల ఉద్యమం లో ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు.నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సీని యర్ నాయకులు ఇంజం నాగభూషణం,అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీనివాసరావు, రమేష్, సకినాల శ్రీనివాసరావు, అడపా ఉపేందర్, మేడా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి ఆశీస్సులతో కాకర్లపల్లి గ్రామప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి.

- బాలగణేష్ ఉత్సవ కమిటీ కాకర్లపల్లి.



**సత్తుపల్లి సెప్టెంబర్ 25 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామం లో గణేశ్ నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడి ఆశీస్సులతో సత్తుపల్లి మండలం లోని కాకర్లపల్లి గ్రామప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతోలడ్డూ పాట 26000 బొట్ల రాంబాబు అన్నపూర్ణ, కాకర్లపల్లి మరియు ఇంకొక లడ్డు పాట7000 లడ్డూ జుజ్జూరి మణిరత్నం పాడారు ప్రజలు కాకర్లపల్లి ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,జీవించాలని ఆకాంక్షించారు. బాలగణేష్ ఉత్సవ కమిటీ కాకర్లపల్లి ఉత్సవ కమిటీ సభ్యులను, కమిటీ సభ్యులు పొట్లపల్లి అశోక్, పసల మోహన్ రంగ, మల్లెల మాధవరావు మోరంపూడిబొర్రా శివ, సైదా వలి వెంకటేశ్వరరావు,పర్స హరి కృష్ణ, అశోక్, తమ్మిశెట్టి గణేష్ బాబు భక్తులను అభినందించారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక భౌతిక దాడులు.

- మాజీ సర్పంచ్ భర్తరాందాస్ తో భర్తకు ప్రాణహాని
- సర్పంచ్ హనుమంతరావు భార్య విజయ స్టేషన్లో ఫిర్యాదు
- తనకు రక్షణ కల్పించాలని బజ్జాతండ సర్పంచ్.
- విలేకరుల సమావేశంలో సర్పంచి దంపతులు.

**కారేపల్లి,సెప్టెంబర్ 25: మీ వార్త ప్రతినిధి:**

ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన మాజీ సర్పంచ్ భర్త రామదాసు అనుచరులు సర్పంచ్ పై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అతనితో తన భర్త సర్పంచ్ హనుమంతరావు కు ప్రాణహాని ఉందని సింగరేణి మండల బజ్జాతండ సర్పంచ్ వాంకుడోత్ హనుమంతరావు విజయలు ఆరోపించారు.మండల కేంద్రంలో గ్రామ పెద్దలతో సంయుక్తంగా శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సర్పంచుగా గెలిచినప్పటి నుండి ఏడాదికాలంగా తనకు ఇబ్బందులకు గురిచేసారని తను ఎదుర్కొంటున్న ఇబ్బందులను మీడియాకు వివరించారు. సర్పంచుగా తన గెలుపు,రాజకీయ విభేదాలు, గ్రామపంచాయతీ ప్రజల ఆదరణ నేపథ్యంలో తనపై ఒత్తిళ్లు,బెదిరింపులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.మాజీ సర్పంచ్ భర్త బానోత్ రాందాస్ తో పాటు అతని అనుచరులతో తనకు ప్రాణహాని ఉందని,ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే దానికి మాజీ సర్పంచ్ బానోత్ రామదాసు అనుచరులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు.తనకు,తన కుటుంబ సభ్యులకు భద్రత కల్పించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అధికారులు,పోలీసులు స్పందించాలని విజ్ఞప్తి చేశారు.తనకు ఎదురవుతున్న పరిస్థితులపై సర్పంచ్ భార్య వాంకుడు విజయ పోలీస్ స్టేషన్లో, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో గ్రామస్తులు అజ్మీర్ హేమల నాయక్,అజ్మీర నరేన్, వాంకుడోత్ గన్యా,అజ్మీర రవి,అజ్మీర కిషోర్ నాయక్,శంకర్, అజ్మీర సామ్య తదితరులు పాల్గొన్నారు.



## తుఫాను బాధితులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే జారె





**దమ్మపేట సెప్టెంబర్25 మీ వార్తా ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**నిన్నటి వరకు కురిసిన భారీ తుఫాను వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను పంట పొలాలను శాసనసభ్యులు లిజారె ఆదినారాయణ దమ్మపేట మండల పరిధిలోని జగ్గారం గ్రామపంచాయతీలో పర్యటించి పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా సుడిగాలి తీవ్రతకు నేలకొరిగిన ఆయిల్ ఫామ్, జీడిమామిడి తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యం వల్ల రైతాంగానికి జరిగిన నష్టం అత్యంత విచారకరమన్నారు. రైతులు అధైర్యపడొద్దని పంట నష్టానికి సంబంధించిన నివేదికలను ప్రభుత్వానికి సమర్పించి బాధితులందరికీ ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందేలా తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే దెబ్బతిన్న రహదారులకు త్వరితగతిన మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంకా జానకీ రామ్ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనాసాగరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలన..

- విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసిన జిల్లా విద్యాధికారి కె. రవిబాబు..





**నేలకొండపల్లి, సెప్టెంబర్:25 మీ వార్త ఆర్ సి**

నేలకొండపల్లి మండల పరిధిలోని అనాసాగరం ప్రాథమిక పాఠశాలను మండల స్పెషల్ ఆఫీసర్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధికారి డీఈఓ కె. రవిబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బెంచీలపై కూర్చుని భోజనం చేస్తూ,వారికి ప్రతిరోజూ అందుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం చాలా రుచిగా,నాణ్యంగా ఉందని ఈ సందర్భంగా ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.భోజన పరిశీలన అనంతరం పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్ను విద్యార్థుల వినియోగం కొరకు ఉన్న టాయిలెట్లను ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు.పాఠశాలల్లో పారిశుధ్యం నాణ్యమైన వసతులు సక్రమంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.క్లాస్ రూమ్‌లను సందర్శించిన ఆయన, విద్యార్థులను చదివించి వారి అభ్యసన నైపుణ్యాలను, ప్రతిభను పరీక్షించారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు.

**ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి (ఎం.ఈ.ఓ) చలపతిరావు**



పాఠశాల ప్రధానోపాధ్యాయులు (హెడ్మాస్టర్) కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు గోవిందరావు,స్థానిక అంగన్‌వాడీ టీచర్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత యజమానికి 40,000 చెక్కు అందజేత కారేపల్లి సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలోవిద్యుత్ షాక్ తో మరణించిన ఆవు యజమానికి 40 వేల రూపాయల చెక్కును వైరాడిఈ రమేష్ సర్పంచ్ గుమ్మడి సందీప్ శుక్రవారం అందజేశారు. సింగరేణి మండలం గ్రామపంచాయతీలో మే 4వ తేదీన విద్యుత్ షాక్ తో చనిపోయిన ఆవు యజమానికి చెక్కు మంజూరు కావడంత తిమ్మరావుపేట సబ్ డివిజన్ కార్యాలయంలో గ్రామపంచాయతీ సర్పంచ్ గుమ్మడి సందీప్ ఆధ్వర్యంలో వైరా డిఈ రమేష్ గారు 40000 రూపాయల చెక్కును ఆవు యజమాని ముక్తి ప్రకాష్ కు అందజేశారు. ఈ సందర్భంగా రైతు ప్రకాష్ మాట్లాడుతూ త్వరగా మంజూరు చేసినందుకు సర్పంచ్ విద్యుత్ శాఖ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పెనుబల్లి మండలం ఉప్పల చిలకలోని కేజీబీవీ పాఠశాల ఎమ్మెల్యేమట్టా రాగమయి ఆకస్మిక తనిఖీ.?

- సమస్యలు అడిగి తెలుసుకున్న,మట్టా దంపతులు

**సత్తుపల్లి సెప్టెంబర్ 25 మీ వార్తఅర్ సి**

పెనుబల్లి మండలం ఉప్పల చిలకలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మట్టా దయానంద్ కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశాను.ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి కాసేపు గడిపి, వారి చదువు, వసతి, భోజనం, ఆరోగ్యం తదితర అంశాలపై ఆరా తీశాను.హాస్టల్ రూమ్స్, తరగతి గదులు, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించడంతో పాటు.మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా? ఆహారం నాణ్యత ఎలా ఉంది? అనే విషయాలను స్వయంగా పరిశీలించాను.తరగతి గదిలో విద్యార్థినులతో కలిసి కూర్చొని పాఠాలు విన్నాను. వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ, డిజిటల్ తరగతులను కూడా వారితో కలిసి వీక్షించాను. వారి సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు విద్యార్థినులతోనే క్లాస్ చెప్పించాను.నేను వైద్యురాలిని కావడంతో విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నాను. సీజనల్ వ్యాధులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాను. విద్యార్థినుల ఆరోగ్యాన్ని ఏ ఎన్ ఎం,లు నిరంతరం పర్యవేక్షించాలని కోరాను.హాస్టల్ పరిసరాల్లో చెత్త లేకుండా, నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించాను. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని ఆదేశించాను.ఫుడ్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,విద్యార్థినులుకృతజ్ఞతలుతెలిపారు.విద్యార్థినులందరూ బాగా చదువుకుని.. పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి. జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. మీ భవిష్యత్తే మన రాష్ట్ర భవిష్యత్తు. మీ విజయమే మనందరి విజయం.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు, మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# దేశ సేవ నుంచి సమాజ సేవ వరకు..

- రాష్ట్ర అధ్యక్షుడిగా చెన్నారం ముద్దుబిడ్డ గుండా మధుసూదన్‌రావు..
- మాజీ సైనికుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు..
- దేశభక్తి,సేవాభావానికి ప్రతీకగా నిలిచిన మాజీ సైనికుడు..

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 25 మీ వార్త ఆర్ సి**

నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ,ప్రముఖ మాజీ సైనికుడు గుండా మధుసూదన్‌రావు భారతీయ మాజీ సైనికుల సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంస్థ జాతీయ అధ్యక్షులువెటరన్ డా.జె. ౼ా .సింగర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

దేశ సరిహద్దుల్లో 19 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తిస్తూ మాతృభూమి రక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన మధుసూదన్‌రావు.. సైన్యం నుంచి విరమణ అనంతరం కూడా విశ్రాంతి తీసుకోకుండా మాజీ సైనికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.

**చెన్నారం బిడ్డకు అరుదైన గౌరవం**

డా.మధుసూదన్‌రావుకు లభించిన ఈ బాధ్యత సాధారణమైనది కాదని మాజీ సైనికులు,ప్రజలు పేర్కొంటున్నారు. సైన్యంలో దాదాపు రెండు దశాబ్దాలపాటు దేశానికి సేవలందించిన అనంతరం గత ఏడేళ్లుగా మాజీ సైనికుల సమస్యల పరిష్కారం,సంక్షేమం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన సంస్థ సభ్యులు రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు.

ఈ నియామకంతో చెన్నారం గ్రామంతో పాటు నేలకొండపల్లి మండలానికి,కోదాడ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారని పలువురు అభినందనలు తెలిపారు. కోదాడ గడ్డపై ఐ వి ఓ"వంద అడుగుల జాతీయ పతాకం ఏర్పాటులో కీలక పాత్ర ఐ వి ఓ.గోపయ్య కార్గిల్ వారియర్స్ ఐ వి ఓ" రోడ్ ఏర్పాటు లో కీలకపాత్ర సైన్యం నుంచి విరమణ పొందిన తర్వాత వెటరన్ డా.మధుసూదన్‌రావు చేపట్టిన సేవా కార్యక్రమాల్లో కోదాడ పట్టణంలో ఏర్పాటు చేసిన వంద అడుగుల భారీ జాతీయ పతాకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతిరోజూ గర్వంగా రెపరెపలాడుతున్న ఆ త్రివర్ణ పతాకం ఆయనలోని దేశభక్తికి జాతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తోంది. అలాగే మాజీ సైనికుల గౌరవానికి ప్రతీకగా మాజీ సైనికుల రహదారి ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు,కార్గిల్ అమరవీరుల స్మారక విగ్రహాన్ని ఏర్పాటు చేయడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు.వీటితో పాటు అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలతో మమేకమవుతున్నారు

సరిహద్దుల్లో దేశ రక్షణ.సమాజంలో హక్కుల పరిరక్షణ సరిహద్దుల్లో తుపాకీ పట్టిన చేతులు.నేడు మాజీ సైనికుల హక్కుల కోసం సమాజ సేవ కోసం ముందుకు సాగుతున్నాడు. దేశ సేవలో సంపాదించిన క్రమశిక్షణ,పట్టుదల సేవా భావాన్ని సామాజిక సేవలోనూ కొనసాగిస్తూ మధుసూదన్‌రావు ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రతి మాజీ సైనికుడి కుటుంబానికి అండగా ఉంటాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా డా.గుండా మధుసూదన్‌రావు మాట్లాడుతూ.తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన జాతీయ నాయకత్వానికి,సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సైనికుడు ఎప్పటికీ సైనికుడే.సరిహద్దుల్లో దేశాన్ని కాపాడాం. ఇప్పుడు సమాజంలో మాజీ సైనికుల హక్కుల కోసం,సంస్థ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను. ప్రతి మాజీ సైనికుడి కుటుంబానికి అండగా నిలుస్తాం"అని తెలిపారు. డా.మధుసూదన్‌రావు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో మాజీ సైనికులు,వారి కుటుంబ సభ్యులు కోదాడ ప్రజలు, నేలకొండపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. దేశానికి రక్షణగా నిలిచిన చేతులు.. ఇప్పుడు సమాజ సేవకు నడుం బిగించాయి. చెన్నారం ముద్దుబిడ్డకు దక్కిన ఈ బాధ్యత.. ఆ గ్రామానికే కాదు, నేలకొండపల్లి మండలానికే గర్వకారణం.






## ముచ్చర్ల వ్యవసాయ గోదాం ను సందర్శించిన జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ అలీమ్

**కామేపల్లి, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం ముచ్చర్ల వ్యవసాయ మార్కెట్ గోదాం ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ ఎం ఏ అలీమ్ శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా గోదాం లో మార్క్ ఫెడ్ అధికారులు నిల్వ ఉంచిన మొక్కజొన్న లను పరిశీలించారు.ం15 రోజుల వ్యవధిలో మార్క్ ఫెడ్ అధికారులు నిల్వ ఉంచిన మొక్కజొన్న లను మార్కెట్ కు తరలించి గోదాం ను ఖాళీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ ఉద్యోగి చాగర్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇంటికో మనిషి.. ఊరికో బస్సుగా ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు కదలాలి...

- గిట్టుబాటు ధర చట్టం చేయాలి..విద్యుత్ సరళీకరణ చట్టాన్ని రద్దు చేయాలి...
- అక్టోబర్ 1 నుండి 30 వరకు ఊరూరా విస్తృత ప్రచారం..
- తెలంగాణ రైతు సంఘం నేతల పిలుపు..
- నేలకొండపల్లిలో మండల జనరల్ బాడీ సమావేశం..





**నేలకొండపల్లి, సెప్టెంబర్:25 మీ వార్త ఆర్ సి**

రాబోయే నవంబర్ నెలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఆలిండియా కిసాన్ సభ ఏ ఐ కె ఎస్ ) 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేసేందుకు 'ఇంటికో మనిషి -- ఊరికో బస్సు' చొప్పున రైతాంగం కదలిరావాలని తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ రావు పిలుపునిచ్చారు.
శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవన్ లో ఎలమద్ది లెనిన్ అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన నాగేశ్వరరావు, గంగాధర్ రావు మాట్లాడుతూ.. జాతీయ మహాసభల పురస్కరించుకుని అక్టోబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో, వీధుల్లో ఏఐకేఎస్ జెండా ఆవిష్కరణలు, జనరల్ బాడీ సమావేశాలు నిర్వహిస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై సమరభేరి.వ్యవసాయ రంగం తీవ్రమైన ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న తరుణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫలమవుతున్నాయని వారు విమర్శించారు. రైతులు పండించిన ప్రతి పంటకూ గిట్టుబాటు ధర కల్పించేలా చట్టం తీసుకురావాలని,రైతు వ్యతిరేక విద్యుత్ సరళీకరణ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.నాణ్యమైన విత్తనాలు పురుగు.మందులు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రతి పంటకూ మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుతం పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని నిరంతరాయంగా అందించాలని వారు డిమాండ్ చేశారు.

**ముఖ్య నాయకుల హాజరు..**

ఈ జనరల్ బాడీ సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఇంటూరు అశోక్ కుమార్, కార్యదర్శి రచ్చ నరసింహారావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవీ రామిరెడ్డి,సర్పంచులు బొడ్డు రాంబాబు, ఏటుకూరి రామారావు పాల్గొన్నారు.అలాగే సంఘం నాయకులు మందడి కోదండ రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు,దండా సూర్యనారాయణ, మారుతి కొండలరావు, గిరిజాల ఉపేందర్, మేగడ లింగరాజు, కంటూ పుల్లయ్య, పెద్దిరాజు నరసయ్య, గుండు వీరభద్రం,ఎడ్ల తిరుపతిరావు,భూక్య కృష్ణ,అడపాల వెంకటరమణ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం ఏఐకేఎంఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

- సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

**కామేపల్లి, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**

అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ ) 4వ,జాతీయ మహాసభలు ఈ నెల 28, 29, 30 తేదీలలో ఖమ్మంలో జరుగుతున్నాయి.ఈ మహాసభల సందర్భంగా ఈనెల 28వ న జరిగే ప్రదర్శన-బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ ప్రదర్శన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నెలకొని ఉన్న రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ రంగాన్ని కాపాడండి-దేశాన్ని రక్షించండి అనే నినాదంతో దున్నేవాడికే భూమి ప్రాతిపదికన జరుగుతున్న రైతాంగ పోరాటంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు, పాలకులు అనుసరిస్తున్న వ్యవసాయ, రైతాంగ వ్యతిరేక విధానాలను చర్చించుకుని భవిష్యత్తు కార్యక్రమాలను, భవిష్యత్తు పోరాటాలను నిర్దేశించుకోవడానికి పోరాటాల పోరుగడ్డ ఖమ్మం జిల్లాలో జరుగుతున్న 4వ, జాతీయ మహాసభలను ప్రజలు, రైతులు, రైతుకూలీలు, అన్ని వర్గాల శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈనెల 28న జరుగు ప్రదర్శన- బహిరంగ సభలో వేలాదిగా తరలివచ్చి పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్షుడు కోల అప్పారావు, నాయకులు కోలా దర్గయ్య, చిల్లా లక్ష్మయ్య, చల్ల వెంకన్న, తాళ్లపల్లి శైలజ, షేక్ ఖాసిం, గుండగాని జనార్ధన్, కోలా రాములు, రేగుల కందగిరి, లింగం పుల్లయ్య, బన్నీ తదితర రైతులు, రైతుకూలీలు పాల్గొన్నారు.



# డీజే శబ్దాలతో బదిరులకు మానసిక క్షోభ..

- కుక్క కాటుపై అప్రమత్తంగా ఉండాలి:
- వైద్యాధికారి డా. శ్రవణ్ కుమార్..





**నేలకొండపల్లి సెప్టెంబర్: 25 మీ వార్త ఆర్ సి**

నేలకొండపల్లి మండలంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ గురుకుల బాలికల విద్యాలయంలో బదిరుల ఆరోగ్య అవగాహన మరియు ప్రపంచ రాబిస్ నివారణ అవగాహన సదస్సులు నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి సంయుక్త అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, సెప్టెంబర్ చివరి వారంలో నిర్వహించే బదిరుల అవగాహన వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. సమాజంలో వినికిడి లోపం ఉన్నవారిని కించపరచకుండా, వారు అందరిలాగే జనజీవన స్రవంతిలో కలిసేలా అనువైన వాతావరణాన్ని, సమాన అవకాశాలను కల్పించాలని కోరారు. ప్రస్తుతం సమాజంలో పెరిగిపోతున్న 'డీజే సౌండ్స్' సంస్కృతిపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుభకార్యాలు, రాజకీయ ర్యాలీలలో వాడుతున్న విపరీతమైన డీజే శబ్దాల వల్ల బదిరులు తీవ్ర మానసిక క్షోభకు గురై పూర్తి వినికిడి శక్తిని కోల్పోతున్నారని, ఇది సామాన్య ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు డీజేలను ప్రోత్సహించకుండా జాగ్రత్త వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రపంచ రాబిస్ నివారణ వారోత్సవాల గురించి వివరిస్తూ..రాబిస్ అనేది వైరస్ వల్ల కుక్కల నుండి మనుషులకు సంక్రమించే ప్రాణాంతక వ్యాధి అని తెలిపారు. వీధి కుక్కలు కరిచిన వెంటనే ఆలస్యం చేయకుండా రాబిస్ టీకా తీసుకోవాలని, పెంపుడు కుక్కలకు కూడా సకాలంలో టీకాలు ఇప్పించడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని చెప్పారు.కుక్క కాటుకు గురైన వ్యక్తి నీటికి, గాలికి భయపడటం (హైడ్రోఫోబియా), జ్వరం,ఒళ్ళు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే అత్యవసర వైద్యం అందించాలని,లేనిచో అది మరణానికి దారితీస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి చంద్రశేఖర్,జూనియర్ కళాశాల సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్ పుస్తక అవిష్కరణ.

- ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఖమ్మం ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్ పుస్తక అవిష్కరణ.



**ఖమ్మం, సెప్టెంబర్ 25,మీ వార్త ప్రతినిధి.**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వేముల రామారావు గారు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ రచించిన ఇంగ్లీష్ ఫర్ బ్రిలియన్స్ పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బానోత్ రెడ్డి గారు చేత అవిష్కరించబడింది.డిగ్రీ మొదటి సెమిస్టర్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకం, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి అద్భుతమైన మార్గదర్శకం. గ్రామర్, వొకాబులరీ, కమ్యూనికేషన్ స్కిల్స్, రైటింగ్ ప్రాక్టీస్ వంటి అంశాలను సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. ప్రిన్సిపల్ గారు పుస్తకాన్ని అవిష్కరిస్తూ, రామారావు గారి కృషిని ప్రశంసించారు. ఈ పుస్తకం మా విద్యార్థుల భవిష్యత్తును ప్రకాశవంతం చేస్తుంది అని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు అందరూ ఈ సందర్భంలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు, రామా కుమారస్వామి, గాయత్రి, సాగరిక, దీప్తి, చరిత్ర, శైలజ, సూర్యాలక్ష్మి, రాజేష్ కుమార్ , వెంకన్న, అశోక్ కుమార్ పాల్గొన్నారు

# మాదారం పంచాయితీ లో స్వచ్ఛత హీ సేవ తెలంగాణ విజయవంతంలి

మాధరం సర్పంచ్ ఉమా నరేష్



**కారేపల్లి సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి:** మండల పరిధిలోని మాదారం గ్రామ పంచాయతీలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని సర్పంచ్ ఉమా నరేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూనిమజ్జన కార్యక్రమంలో భక్తులు ప్రజలకు అవసరమైన సహకారం అందిస్తూ, పారిశుధ్యం, భద్రత పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది అన్నారు. స్వచ్ఛతా హీ సేవా 2026 కార్యక్రమంలో భాగంగానిమజ్జన ప్రదేశంలో మిగిలిపోయిన పూజా సామగ్రి, వ్యర్థాలు తదితరాలను తొలగించి పరిసరాలను శుభ్రపరచినట్లు తెలిపారు.చెరువు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలుఇతర అనవసర వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా "స్వచ్ఛమైన గ్రామం -- ఆరోగ్యకరమైన గ్రామం" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, నీటి వనరులను పరిశుభ్రంగా కాపాడుకోవాల్సిన బాధ్యతపై అవగాహన కల్పించినట్లు తెలిపారు
గ్రామ ప్రజల సహకారం, పంచాయతీ సిబ్బంది సమన్వయం పారిశుధ్య సిబ్బంది కృషితో గణేష్ నిమజ్జనం స్వచ్ఛతా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్ ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్ పంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ యూనియన్ బలోపేతానికి నూతన అసిస్టెంట్ పిట్ సెక్రటరీల నియామకం



**సత్తుపల్లి సెప్టెంబర్ 25మీ వార్త అర్ సి**

సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పరిచయ కార్యక్రమం సెక్రటరీ జనరల్, మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డా. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఐఎన్‌టీయూసీ యూనియన్‌ను మరింత బలోపేతం చేసే దిశగా సత్తుపల్లి ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జేవీఆర్ ఓసీలో నూతనంగా నియమితులైన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలను పరిచయం చేశారు. జేవీఆర్ ఓసీ పిట్ సెక్రటరీ సీతారామరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతనంగా నియమితులైన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలను జేవీఆర్ ఓసీ ఎస్ఓఎం బెజ్జంకి రాజేశ్వరరావుకు పరిచయం చేయడం జరిగింది.నూతనంగా నియమితులైన అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు: కె. శ్రీధర్ -- ఈపీ ఆపరేటర్, ర్ /డి జగదీష్ మరాటి -- సీనియర్ మైనింగ్ సర్దార్, ర్ /డి ఐ.వి. రెడ్డి -- ఈపీ ఆపరేటర్, ర్ /డి . ఎం. సందీప్ -- ఈపీ ఆపరేటర్, ర్ /బి సి.హెచ్. రాంప్రసాద్ -- ఈపీ ఆపరేటర్, ర్ /సి వీరిని అసిస్టెంట్ పిట్ సెక్రటరీలుగా నియమిస్తూ జేవీఆర్ ఓసీ ఎస్ఓఎం బెజ్జంకి రాజేశ్వరరావుకు పరిచయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి



**సత్తుపల్లి సెప్టెంబర్ 25 మీ వార్త అర్ సి**

హైదరాబాదులో అక్టోబర్ 2, 3, 4,తేదీల్లో జరిగే ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ఆవిష్కరణ చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి,దయానంద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, సత్తుపల్లిలో జిల్లా కార్యదర్శి కనకారావు, మండల ప్రెసిడెంట్ సోనీ స్టూడియో అధినేత పాషా ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్ ఫోటో టెక్ అధినేత అభిమన్యు రెడ్డి,( కెనాన్ కెమెరా మెంటర్ భూపాల్,) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాగమయి చేత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఎక్స్పోలో నూతన కెమెరాలతో పాటు కెమెరాలకు సంబంధించిన అన్ని రకాల కంపెనీలు పాల్గొంటాయి వీటిని సరిగా వినియోగించుకోవాలని మరియు టెక్నాలజీకి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు ముందుకు అడుగు వేయాలని దాదాపు 100 కంపెనీలు పాల్గొని ఈ ఎగ్జిబిషన్ ని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ వెళ్లాలని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఫోటోగ్రాఫర్లు జిల్లా జాయింట్ సెక్రెటరీ సుమాంజలి రాము, మండల సెక్రెటరీ రాంబాబు కోశాధికారి మూర్తి ఫోటోగ్రఫీ సభ్యులు గాంధీ, అన్వర్ పాషాబాబి,పరిమివెంకటేశ్వరావు,హరీష్ కోటేశ్వరావు కల్కివెంకటేశ్వరరావు, మురళి నరేష్,నవీన్ సుబ్బారావు రాజు, సభ్యులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో నిలిచిన నీటిని తొలగించిన సర్పంచ్ ఆరెశీ అచ్చమ్మ



**కామేపల్లి, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కు ప్రధాన రహదారిపై వర్షపు నీరు నిలిచిపోవడం తో పాటు, లోతట్టు ప్రాంతాల్లోని కొన్ని ఇళ్లలోకి కూడా నీరు చేరిం ది.ఈ సమస్యను గుర్తించి స్పందించిన సర్పంచ్ అచ్చమ్మ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి దగ్గరుండి పరిస్థితిని పరిశీలించారు.అనంతరం జేసీబీ సహాయంతో నిలిచిన వర్షపు నీరు బయటకు వెళ్లేలా మార్గాన్ని క్లియర్ చేయించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి,అత్యవసర సమయంలో అందుబాటు లో ఉంటూ పరిష్కారం కోసం కృషి చేసిన సర్పంచ్ అచ్చమ్మ,జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆరెం రవి కి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యే మా సమస్య --- పరిష్కారమే మా బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## కామేపల్లి మండలం లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

- పంచాయితీలలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు
- తడి,పొడి చెత్త ఏరివేత పై క్షేత్రస్థాయిలో అవగాహన
- పారిశుద్ధమే ప్రగతికి సోపానం
- మన ఆరోగ్యం మన చేతుల్లోనే
- పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో ఎంపీడీవో ధరావత్ సోంలాల్



**కామేపల్లి, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**



పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానమని ఎంపీడీవో ధరావత్ సోంలాల్ అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. కామేపల్లి మండల పరిధిలోని పంచాయతీలలో శుక్రవారం ముమ్మరంగా సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది భాగస్వామ్యంతో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మండల వ్యాప్తంగా రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురవడంతో పల్లెల్లో పారిశుద్ధ్యం లోపించటంతో పారిశుద్ధ్య పనులను శరవేగంగా నిర్వహించారు. అట్టి పనులను ఎంపీడీవో ధరావత్ సోంలాల్, ఎం పి ఓ వివిఎస్ శాస్త్రి పర్యవేక్షించారు.సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని, తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని కోరారు.నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో, పంచాయతీలలో క్లోరినేషన్, తడి పొడి చెత్త సేకరణ, చెత్త సేకరణ పై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. వర్షాలకు రోడ్లపై నిలిచిన నీటిని సైడ్ కాలువల ద్వారా మళ్లించడం జరిగిందన్నారు. దోమల నియంత్రణకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.ఆర్కే పురం పంచాయతీలో నిర్వహించిన పారిశుద్ధ్య పనులలో సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, పాలకవర్గ సభ్యులు భాగం రంగారావు, పంచాయతీ సిబ్బంది, అజ్మీర చిన్ననాయక్, అజ్మీర భాస్కర్, అజ్మీర రవి, కామేపల్లి పంచాయతీలో

నిర్వహించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలలో, పారిశుద్ధ్య పనులలో సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, పంచాయతీ కార్యదర్శి నరసింహ, వార్డు మెంబర్లు, పంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## 211 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత



**సూర్యాపేట** కోదాడ పట్టణ పరిధిలోని 211 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కల సాకారమవుతోందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని అధికారులు సూచించారు. ఎనిమిదో వార్డులో ఇండ్లు మంజూరైన భూక్య శాంతి, భూక్య నాగమణి, భూక్య రమణమ్మ, చలిగంటి నాగలక్ష్మి కొమ్మూరు లావణ్య, మాలోతు ప్రమీల లకు వార్డు కౌన్సిలర్ ఉదయశ్రీ హరిప్రసాద్ ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు .

# భాగ్యనగర్ సామ్య తండాలో ఘనంగా గణపతి నవరాత్రి మహోత్సవాలు

- 11 రోజుల పాటు నిష్టా నియమాలతో ప్రత్యేక పూజలు
- భక్తిశ్రద్ధలతో అన్నప్రసాదం, లక్ష్మీదేవి కుంకుమ పూజ.. మహిళలకు చీరల పంపిణీ
- లడ్డూ వేలంలో మండల రికార్డు.. రూ.66,116లకు బానోత్ బాలు--మంగా దంపతుల కైవసం
- భక్తిగీతాలు, కోలాటాలతో గణపయ్య స్వామి పల్లకీ సేవ.. ఘనంగా నిమర్జనం..

**సింగరేణి, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి**

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని సామ్య తండా గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో కొలువుదీరిన బాల గణపయ్య స్వామి నవరాత్రి మహోత్సవాలను ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు.11 రోజుల పాటు బాల గణపతి స్వామికి భక్తులు నిష్టా నియమాలతో మాలధారణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి అన్నప్రసాద కార్యక్రమం, లక్ష్మీదేవి కుంకుమ పూజ నిర్వహించి గణేష్ ఉత్సవ కమిటీ తరుపున ఈమహిళలకు సర్పంచ్ బానోత్ హీరాలాల్ , ఆలయ చైర్మన్ ధరావత్ కళ్యాణ్,కమిటీ సభ్యులు చీరలు పంపిణీ చేశారు.లడ్డూ వేలం కార్యక్రమంలో మండల స్థాయిలో రికార్డు స్థాయిలో రూ.66,116లకు బానోత్ బాలు--మంగా దంపతులు లడ్డూను కైవసం చేసుకున్నారు.కలశం వస్త్రాలను వాంకడోత్ సురేష్ వీరమ్మ దంపతులు 17516,స్వామి వారి ముల్లు కర్ర ను 9116 కు బానోత్ దేవు పద్మ దంపతులు ,స్వామి వారి పట్టాలను 5716 రూపాయలతో గుగులోత్ రమేష్ విజయ దంపతులు దక్కించుకున్నారు.చివరి రోజు కోలాటాలు, భక్తి గీతాల మధ్య గణపయ్య స్వామివారిని పల్లకిలో ఊరేగించి, భక్తిశ్రద్ధలతో నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నూనావత్ఀయ



నాగేష్ ,మహేష్, జయంత్ , రవి,అశోక్, చరణ్,ఆనంద్ ,విశాల్,ప్రకాష్ ,వినాయక్ , లాల్చంద్, శ్రీకాంత్, విఘ్నేష్ ప్రవీణ్ ,మణిశ్వర్,నరేష్ ,భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వయోజన విద్య అభ్యాసకులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

- కామేపల్లి ఏపిఎం వెంకట రామారావు

**కామేపల్లి, సెప్టెంబర్ 25 మీ వార్త ప్రతినిధి :**

తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఉల్లాస్ ) లో భాగంగా విద్యాశాఖ హైదరాబాద్ వారి ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాల సభ్యులు,వయోజన అభ్యాసకులకు అక్షరాస్యత బోధన కార్యక్రమం కొనసా గుతోంది.అట్టి కార్యక్రమంలో భాగంగా "అందరికీ చదువు -- అందరికీ వెలుగు" అనే లక్ష్యంతో ఆదివారం వయో జన విద్య అభ్యాసకులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని శుక్రవారం కామేపల్లి అజంతా మండల మహిళా సమాఖ్య ఆధ్వ ర్యంలో పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.ఉషశ్రీ, ఏపీఎం ఎం.వెంకట రామారావు ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహణకు అవసర మైన సామాగ్రిని సంబంధిత సిబ్బందికి అందజేశారు.
ఉల్లాస్ కార్యక్రమం కింద 17 వారాల పాటు అక్షరాభ్యాసం చేపించడం జరిగిందన్నారు.అభ్యాసకులకు ఈ పరీక్షలో మొత్తం 150 మార్కుల ప్రశ్నాపత్రం ఉంటుందని ఇందులో చదవడం, రాయడం, గణితం తదితర అంశాలపై అభ్యాసకుల విద్యా సామర్థ్యాన్ని పరీక్షించనున్నారు. మండలం లోని మొత్తం 24 గ్రామ పంచాయతీల పరిధిలో గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో ఆయా ఉన్నత,ప్రాథమిక పాఠశాలల్లో వివోలు, వివోఏల సహకారంతో అభ్యాసకులకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో సీసీ లు చైతన్య, పుష్ప, నాగమణి, సరోజిని, ఉపేంద్ర, సుభద్ర, శోభతో పాటు వివో ఏలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.వయోజనులకు అక్షరాస్యత అందించి,



చదవడం,రాయడం,గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని ఏపీఎం వెంకట రామారావు తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన కరాటే వేణుకు మంత్రి పొంగులేటి అభినందనలు.

- క్రీడా రంగంలో ఖమ్మం ఖ్యాతిని పెంచుతున్న వేణు సేవలు అభినందనీయం, మంత్రి పొంగులేటి.

**ఖమ్మం, సెప్టెంబర్ 25, మీ వార్త ప్రతినిధి.**

ఖమ్మం పట్టణానికి చెందిన సుమన్ షూటర్స్ అకాడమీ ఇండియా ఉపాధ్యక్షులు, కరాటే క్రీడాకారుడు కరాటే వేణు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన ఖమ్మం క్యాంపు కార్యాలయంలో అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఏప్రిల్ 26న నిర్వహించిన, ప్రతిష్ఠాత్మక కరాటేకార్యక్రమంలో సుమారు 2,000 మంది కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు లక్ష్యంగా నిర్వహించిన, ఈ కార్యక్రమంలో ఖమ్మం నుంచి పాల్గొన్న కరాటే వేణు తన ప్రతిభను చాటుకుని గిన్నిస్ వరల్డ్ రికార్డులో భాగస్వామిగా నిలిచారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, కరాటే వంటి క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఖమ్మం జిల్లాకు గర్వకారణమని, కరాటే వేణు సాధించిన గిన్నిస్ వరల్డ్ రికార్డు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. క్రీడల పట్ల యువతలో ఆసక్తిని పెంపొందిస్తూ, మరింత మంది క్రీడాకారులను ప్రోత్సహించేందుకు వేణు చేస్తున్న కృషిఅభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించి ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.భారీ సంఖ్యలో కరాటే క్రీడాకారులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం క్రీడా రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఖమ్మం నుంచి ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డును సాధించిన కరాటే వేణును పలువురు అభినందించారు.క్రీడా రంగంలో ఖమ్మం ఖ్యాతిని మరింత పెంచేలా కరాటే వేణు చేస్తున్న కృషి ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ బాయ్, చల్లా రామకృష్ణారెడ్డి,



దుర్గాబాయి, వట్టికొమ్మ శ్రీనివాసరెడ్డి, మందడపు నాగేశ్వరరావు, మొగిలిచర్ల సైదులు, కొప్పెర ఉపేందర్, విప్లొ, ప్రసాద్ తదితరులు పేర్కొన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, కరాటే వేణు భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

## ఏవియేషన్ రంగంలో మెండుగా ఉపాధి అవకాశాలు

**పెద్దపల్లి :** విమానయాన రంగంలో రాణించి మంచి కెరీర్ని సాకారం చేసుకోవాలనుకునే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని వీటిని ఉపయోగించుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు సూచించారు. హైదరాబాద్ లోని ముషారాం బాగ్ లో ఉన్న గో ఫ్లై క్యాంపస్ ఏవియేషన్ ట్రైనింగ్ సంస్థ వారు గోదావరిఖని విచ్చేసి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో ఇంటరాక్ట్ అయ్యారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేట మండలం నుండి ఈ సంస్థలో ట్రైనింగ్ పొందిన బి. అక్షయ మాట్లాడుతూ - తెలంగాణ రాష్ట్రంలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గౌరవనీయులు గరిమా అగర్వాల్ మరియు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక శ్రద్ధతో ఏవియేషన్ రంగంలో కెరీర్ ని స్థిరపరుచుకోవాలనుకున్న వారికి వారధి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి మరియు ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసిన అవివాహిత యువతకు (18 సంవత్సరాల నుండి 27 సంవత్సరాల వరకు) ఎయిర్ హోస్టెస్, ఎయిర్పోర్ట్ గ్రౌండ్ స్టాఫ్ విభాగాలలో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్టు ఇందుకోసం ప్రతి బ్యాచ్ కి 45 మందికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నారని చెప్పారు (కోర్స్ ఫీజ్ ఒక లక్షా తొమ్మిది వేలు - 109000/ కలెక్టర్ చెల్లిస్తారు). కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందడుగు వేయాలని ఈ సంతలో ట్రైనింగ్ పొందిన రష్మిత, సుప్రియ, అయాన్ చెప్పారు. మొత్తం ఆరు నెలల నుండి 8 నెలల పాటు అవసరమైన వృత్తి నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రయాణికుల సేవలు, వ్యక్తిత్వ వికాసం, గ్రూమింగ్, ఎయిర్పోర్ట్ నిర్వహణ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ విజయవంతంగా ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు దేశంలోని వివిధ విమానాశ్రయాల్లో ప్యాసింజర్ సర్వీస్ అసిస్టెంట్, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సర్వీస్, బిగ్ బడ్డీ తదితర విభాగాలలో నెలకు 18 వేల నుండి 25 వేల వరకు జీతం పొందే ఉద్యోగ అవకాశాలు పొందొచ్చని తెలియజేశారు. ఈ సువర్ణ అవకాశాన్ని పెద్దపల్లి జిల్లా కు చెందిన అర్హులైన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ సాంబశివ రావు తెలియజేశారు. కళాశాల ప్లేస్మెంట్ సెల్ అధ్యర్యంలో నిర్వహించిన ఈ డ్రైవ్ లో మొత్తం 65 మంది పాల్గొనగా డి. అక్షయ, చౌదరి శిరీష, అజ్మీరా కృష్ణవేణి, సాయి శ్రీజ, ఇషా ఫాతిమా, అఖిల మరియు కావ్యశ్రీ మొత్తం ఏడుగురు సెలెక్ట్ అయ్యారని ప్లేస్మెంట్ ఆఫీసర్ డా. జీ సుబ్బారావు, ఖాఐఅ మెంటార్ పి. ఉషా రాణి తెలియజేశారు. ఇంకా సవిత, నివేదిత, డా. ఏ సురేష్, డా. సతీష్, శ్రీ ప్రసాద్ మొదలగు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.





- రోడ్డు భద్రతా సామగ్రి కొనుగోలులో ప్రమాణాలు, స్పెసిఫికేషన్లు పరిశీలించాలి
- రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టరు.

ఖమ్మం, సెప్టెంబర్ 25,మీ వార్త ప్రతినిధి.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్షించారు.జిల్లాలోని వివిధ ప్రమాదకర, సున్నితమైన రహదారి ప్రాంతాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.
జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అవసరమైన సామగ్రి, పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఇతర జిల్లాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లను పరిశీలించి, అక్కడ వినియోగించిన సామగ్రి స్పెసిఫికేషన్లు, ప్రమాణాలను క్రాస్ చెక్ చేసి, అదే తరహా స్పెసిఫికేషన్లతో అవసరమైన సామగ్రికి ఆర్డర్లు ఇవ్వాలని ఆదేశించారు.గత సమావేశంలో సూచించిన మేరకు ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి, తక్షణ, దీర్ఘకాలిక చర్యలను ప్రతిపాదించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్ అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర కన్సాలిడేటెడ్ నివేదికను సిద్ధం చేయాలని అన్నారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో చేసిన ప్రతి సిఫార్సుకు సంబంధిత అధికారుల బాధ్యతను నిర్దేశించి, ప్రతిపాదించిన చర్యలను రహదారులపై పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు భద్రతకు సంబంధించి ఇంజినీరింగ్ చర్యల్లో భాగంగా రంబుల్ స్ట్రిప్స్, పాదచారుల క్రాసింగ్ మార్కింగ్, బ్లింకర్లు, సెంటర్, ఎడ్జ్ లైన్లు, రోడ్ స్టడ్స్, అవసరమైన హెచ్చరిక సూచిక బోర్డుల ఏర్పాటును పూర్తి చేయాలని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం కొనసాగించాలని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ప్రతి రోడ్డు ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టే ముందు, చర్యలు పూర్తయిన తర్వాత ఫొటోలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
జాతీయ రహదారుల పరిధిలో అవసరమైన అన్ని రోడ్డు భద్రతా చర్యలను సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు చేపట్టేలా సమన్వయం చేయాలని అన్నారు.ఎన్టీఆర్ సర్కిల్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు అవసరమైన రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినందున రోడ్డు మార్కింగ్ పనులను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీశ్రీ సర్కిల్ వద్ద క్రిస్‌క్రాస్‌గా జరుగుతున్న వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన పనులను అత్యంత సీరియస్‌గా చేపట్టాలని, ఒకరిపై మరొకరు నెపం మోపడం వల్ల సమస్య పరిష్కారం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు.
సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో గుర్తించిన సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించాలని అన్నారు.రహదారులపై చేపట్టాల్సిన ప్రతి మార్పు, మెరుగుదల, భద్రతా చర్యలను ముందుగానే కాగితంపై స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ప్రాంతంలో ఏ పని ఎందుకు చేపట్టాలి, దానికి అవసరమైన చర్యలు ఏమిటి అనే వివరాలతో ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు సంబంధించిన రహదారి వివరాలను, సమస్య ఉన్న ప్రాంతాల ఫొటోలను, గుర్తించిన లోపాలను, అవసరమైన సిఫార్సులను పొందుపరిచి సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం సమస్యలను గుర్తించడం కాకుండా, వాటికి పరిష్కార మార్గాలను కూడా నివేదికలో స్పష్టంగా సూచించాలని అన్నారు.ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద అవసరమైన రెండు సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.
జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లకు సంబంధించిన డిజైన్లను తుది రూపంలో సిద్ధం చేసి, పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఆర్ గార్డెన్స్ పరిసరాల్లో రహదారి భద్రతకు, వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.రోడ్డు భద్రత కోసం కొనుగోలు చేసే అన్ని రకాల సామగ్రి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తక్కువ నాణ్యత కలిగిన సామగ్రి వల్ల రోడ్డు భద్రతా చర్యల ఉద్దేశ్యం నెరవేరదని, కొనుగోలుకు ముందే నాణ్యత, స్పెసిఫికేషన్లను పూర్తిస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు.
రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు, ఇతర భద్రతా సమస్యలను పోలీసు శాఖ క్షేత్ర స్థాయిలో గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను ప్రతిపాదించాలని కలెక్టర్ సూచించారు. సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, కార్యాచరణ ప్రణాళికను సంబంధిత శాఖలకు అందించాలని అన్నారు.
మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. బెంగుళూరు, ఇతర నగరాల్లో అమలు చేస్తున్న పార్కింగ్ విధానాలను పరిశీలించి, ఖమ్మం నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో కూడా నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసే విధానాన్ని అమలు చేయాలని సూచించారు.
నిర్ణయించిన పార్కింగ్ ప్రాంతాలకు వెలుపల వాహనాలను నిలిపితే వాటిని తొలగించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరంలోని షాపింగ్ మాల్స్, పెద్ద ఆసుపత్రులు, తదితర వాణిజ్య, ప్రజా వినియోగ సంస్థల్లో తగినంత పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు.రోడ్డుపై వాహనాలు నిలిపే పరిస్థితి ఏర్పడకుండా ఆయా సంస్థల యాజమాన్యాలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఖమ్మం నగరంలో రోడ్‌సైడ్ పార్కింగ్ వల్ల అధిక సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సమస్య నివారణకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన రహదారుల పక్కన రోడ్‌సైడ్ పార్కింగ్ లేకుండా చూడాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలు నిలపకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి రామానుజమ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా. రామారావు, జిల్లా రవాణాధికారి జగదీష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, డిఈఓ సదానందం, ఎన్హెచ్ఏఐ పిడి దివ్య, మునిసిపల్ కమీషనర్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ము శివకృష్ణ కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన సామినేని భాస్కరరావు ఊటుకూరి రంజిత్.

ఖమ్మం, సెప్టెంబర్ 25,మీ వార్త ప్రతినిధి.

కొణిజర్ల:ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెద్దగోపతి గ్రామపంచాయతీకి చెందిన కొమ్ము శివకృష్ణ కుటుంబాన్ని కొణిజర్ల మండల కేంద్రంలో కొనిజర్ల మండల,ఊటుకూరి రంజిత్, సామినేని భాస్కర్, పరామర్శించారు. శివకృష్ణ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివకృష్ణ కుమారుల పేర్లపై సుమారు రూ. 10,000 డిపాజిట్ చేయాలని కుటుంబ సభ్యులను కోరారు. భవిష్యత్తులో కూడా శివకృష్ణ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఊటుకూరి రంజిత్ మాట్లాడుతూ.. కొమ్ము శివకృష్ణ ఎంతో విధేయుడని, అందరినీ కలుపుకొని వెళ్లే మంచి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని అన్నారు. పెద్దల నుంచి చిన్న పిల్లల వరకు అందరితో ఎంతో మంచిగా మెలిగేవారని, అలాంటి మంచి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.శివకృష్ణ కుటుంబానికి ఆ దేవాది దేవుడు మనోధైర్యాన్ని, ఓదార్పును ప్రసాదించాలని ప్రార్థించారు. ఆయన భార్య రేణుక గారికి, పిల్లలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం, బోట్లకుంట గ్రామాల యువత రోడ్డు భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రంజిత్ సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని కోరారు. శివకృష్ణకు జరిగిన విషాదకర సంఘటన మరెవరికీ జరగకుండా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.శివకృష్ణ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఊటుకూరి రంజిత్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ



కార్యక్రమంలో, నున్న సత్యనారాయణ, తడికమల్ల అచ్చాలు, కొల్లి సుధాకర్, ఉసికెల చిరంజీవి, పెంటి రామారావు, సన్‌పేట కన్నయ్య, తడికమల్ల గురవయ్య, ఏపూరి శంకర్, మరి అన్న ముత్తయ్య, వసంతరావు, సాయి, తడికమల్ల సుధాకర్, వెంకట్, సత్యం, శివశంకర్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోల్ వాల్ట్‌లో నవశకం..
# తొలి పతకంతో చరిత్ర సృష్టించిన బరానిక..!

ప్రతిష్ఠాత్మక ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు అదుర్స్ అనిపిస్తున్నారు. ఒకరిద్దరు విఫలమైనా.. మిగతావారు మాత్రం అంచనాలు అందుకుంటూ పతకాలు కొల్లగొడుతున్నారు. పురుషుల 10 వేల మీటర్ల పరుగులో గుల్వీర్ సింగ్ రజతంతో మెరిసిన కాసేపటికే బరానికా ఎలంగోవన్ చరిత్రాత్మక పతకం సాధించింది. ఎన్నడూ ఆసియాడ్‌లో పతకం గెలవని పోల్ వాల్ట్‌లో అద్భుతం చేసిన తను కాంస్యంతో మెరిసింది. తద్వారా ఈ ఆటలో మన దేశానికి మొట్టమొదటి పతకం అందించిన అథ్లెట్‌గా అవతరించిందీ 29 ఏళ్ల తమిళ వనిత. జపాన్‌లోని నగోయలో మువ్వన్నెల జెండాను రెపరెపలాడిస్తున్నారు అథ్లెట్లు. ఒకరితర్వాత ఒకరు పోడియం మీద నిలుస్తూ యావత్ భారతావనిని పులకింపజేస్తున్నారు. మహిళల 10 వేల మీటర్ల పరుగులో నిన్న సీమా కుమారి 16 ఏళ్ల కరువు తీర్చుతూ పతకం ఒడిసిపట్టగా.. ఈసారి బరానిక ఎలంగోవన్ పోల్ వాల్ట్‌లో చరిత్ర లిఖించింది. ఆసియా క్రీడల్లో ఇప్పటివరకూ పోల్‌వాల్ట్‌లో ఎవరూ సాధించని ఘనత సొంతం చేసుకుంటూ పతకంతో మురిసింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో అబ్బురపరిచే విన్యాసం చేసింది బరానిక. ఒత్తిడిని జయించి.. గుండెనిండా ఆత్మవిశ్వాసంతో 4.15 మీటర్ల ఎత్తు దూకింది. దాంతో.. మూడో స్థానం ఖాయమవ్వగా.. ఈ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి పతకం వచ్చింది. జాతీయ స్థాయిలో రికార్డులు నెలకొల్పిన బరానిక ఈసారి ఆసియాడ్‌లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది. దాంతో.. ప్రస్తుతం ఈ తమిళ మహిళ పేరు నెట్టింట మార్మోగిపోతోంది.




## రుద్రవరంలో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు.

**రుద్రవరం.** మండల కేంద్రం రుద్రవరంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజస్విరి మాట్లాడుతూఅంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వ తేదీ వరకు నిర్వహించే అంగనవాడి ఉత్సవాల భాగంగాఅంగన్వాడీలో చేసే సేవల గురించి తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రొటీన్స్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. అనంతరం ఆటల పోటీలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి తల్లులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న ఆహార పదార్థాల గురించి కిట్ల గురించి తల్లులు అంగన్వాడి సెంటర్లో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రసీదా బేగం, హెల్త్ సిబ్బంది, ఆయా కేంద్రాల టీచర్లు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## పోషణే లక్ష్యంగా... సేవే సంకల్పంగా..

## మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు

**అంగన్వాడి కేంద్రాలలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహణ.**

**తుగ్గలి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌరవ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సేవా సంకల్ప అభియాన్ కింద అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గర్భవతులు,బాలింతలు, హక్కుదారులకు పోషణ ఆరోగ్యం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు,గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారాల గురించి,వారి కొరకు అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న పోషక పదార్థాల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.అదేవిధంగా మోడీ 25 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,ఓబీసీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంపల్లి రంగయ్య లు అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పథకాల గురించి వారు వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, రంజాని,జయలక్ష్మి, కాంతమ్మ, మహిళా పోలీస్ లక్ష్మి,ఏఎన్ఎం పద్మావతి,అంగన్వాడి ఆయా భాగ్యమ్మ,ఆశా వర్కర్లు షకీనా, నాగమణి,ఆనందమ్మ,ఎస్తేరమ్మ, గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య పరిరక్షణకు

## ఆల్బెండజోల్ దోహదం చేస్తాయి..

**డాక్టర్ నాగశ్రీజా రెడ్డి.**

**రుద్రవరం.** చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక్తహీనత పోషకాహార లోపాలు ఏర్పడి వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం చేస్తాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగశ్రీజారెడ్డి , డాక్టర్,ధరణి కుమార్ అన్నారు.శుక్రవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొరకు ప్రతి 6 నెలలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు. నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతి గోళ్లు చిన్నవిగా కట్ చేసుకోవాలని, ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాదన్నారు. బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. అలాగే ఆలమూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలులోని 1775 మంది పిల్లలకుగాను 1690 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ రసూల్,మల్లేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

**రంగారెడ్డి :** శేరిలింగంపల్లి గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా కొనసాగాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనూ గణనాథుల నిమజ్జనానికి భక్తులు భారీగా తరలించారు. లింగంపల్లి, చందానగర్, తారానగర్, మియాపూర్, ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో యువత, భక్తులు ఉత్సాహంగా గణపయ్యకు వీడ్కోలు పలికారు. వినాయక విగ్రహాల ఊరేగింపుతో ప్రధాన రహదారులు సందడిగా మారాయి. భక్తుల భక్తిశ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా డాన్సలు చేస్తూ ది జె పాటల మార్మోగుతున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గణపతి బప్పా మోరియా? వచ్చే ఏడాది త్వరగా రా" అంటూ భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. .

## వీఆర్ఏల సమస్యల

## పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శన


**రుద్రవరం.** మండల కేంద్రమైన రుద్రవరం లోని తహాశీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్థ నగ్న ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం 10వ రోజు తహాశీల్దార్ కార్యాలయం దగ్గర సహాయ నిరాకరణ ఉద్యమ దీక్షలో పాల్గొన్న వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు దీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. సమ్మె దీక్ష చేపట్టి 10 రోజులు అవుతున్న ప్రభుత్వ నుండి ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ ఇబ్బందులను గుర్తించి తమకు సంబంధించిన సమస్యలను డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మె ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## చేతి వృత్తుదారులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలి.....

**తోలేటి శ్రీకాంత్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేతువృత్తులు విభాగం రాష్ట్ర అధ్యక్షులు**

**తాడేపల్లిగూడెం:** తాడేపల్లిగూడెం డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం మొదటి కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేతివృత్తుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉండాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పోరాడి సాధించుకోవాలని అన్నారు ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా విశ్వబ్రాహ్మణుల కుల వృత్తులైన స్వర్ణకార, వడ్రంగి, కంచర, కమ్మర, శిల్పి వృత్తిదారులందరికీ 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు చేతి వృత్తిదారులు పనులు లేక నిత్యావసర వస్తువులు విపరీతంగా పెరిగిపోయి అల్లాడుతున్నారని అన్నారు వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గురజాడ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం సమావేశం జరిగిందని రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో విశ్వబ్రాహ్మణుల చైతన్యపరిచి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందేలా కృషి చేస్తానని అన్నారు

# 'పార్కింగ్' దర్శకుడితో శివకార్తికేయన్ కొత్త సినిమా.. పూజా కార్యక్రమాలతో లాంచ్!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న తాజా సినిమా 'ఎస్కే27' అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన 'పార్కింగ్' చిత్రంతో జాతీయ అవార్డును గెలుచుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ రామ్‌కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రొడక్షన్ పనులు గ్రాండ్‌గా మొదలయ్యాయి. ఈ చిత్రంలో శివకార్తికేయన్ సరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువ సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నట్లు సమాచారం. పర్ఫెక్ట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శివకార్తికేయన్ తన తదుపరి సినిమాలతో పాటు ఈ 'ఎస్కే27' షూటింగ్ షెడ్యూల్స్‌ను కూడా బ్యాలెన్స్ చేయనున్నారు.



## నవంబర్ 20న గ్రాండ్‌గా వస్తున్న 'రాయవలస'..

### రాధిక జయంతి దర్శకత్వంలో యాక్షన్ ధమాకా!

హీరోగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునేందుకు సిద్ధమవుతున్న నూతన నటుడు కార్తిక్ జయంతి కథానాయకుడిగా పరిచయమవుతున్న తాజా చిత్రం "రాయవలస". పూర్తిస్థాయి యాక్షన్, పవర్‌ఫుల్ ఎమోషన్స్ కలగలిపిన మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు రాధిక జయంతి దర్శకత్వం వహిస్తున్నారు. ఘుఎంబచీ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత గోపీ కృష్ణ జె ఈ చిత్రాన్ని అత్యంత భారీ నిర్మాణ విలువలతో నిర్మించారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా టీజర్‌కు విశేష స్పందన లభించడమే కాకుండా, చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. డెబ్యూ నటుడైనప్పటికీ కార్తిక్ జయంతి తన ఇంటెన్స్ లుక్, పవర్‌ఫుల్ బాడీ లాంగ్వేజ్‌తో సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో మేకర్స్ తాజాగా ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. రాబోయే నవంబర్ 20వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు. ఇక తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌లో హీరో కార్తిక్ జయంతి చేతిలో త్రిశూలం పట్టుకుని, అమ్మవారి విగ్రహం ముందు అత్యంత పవర్‌ఫుల్ భావోద్వేగంతో నిలబడి ఉన్న తీరు సినిమాలోని యాక్షన్ డెప్త్‌ను, రౌద్రాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ చిత్రంలో కార్తిక్ సరసన శ్రీష నులు కథానాయికగా నటిస్తుండగా, రాఖీ ఎ ఈ కథకు ఆకర్షణీయమైన మాటలు, కథనాన్ని అందించారు. సీనియర్ నటీనటులైన అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్‌లతో పాటు ప్రముఖ నటులు త్రినాధ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు వంటి దిగ్గజ తారాగణం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు ప్రధాన బలంగా మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్ బాలా స్వరపరిచిన సంగీతం నిలవనుంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు రాసిన సాహిత్యాన్ని ప్రముఖ గాయకులు రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, మరియు కార్తిక్ జయంతి ఆలపించడం విశేషం. ఈ చిత్రానికి వీఆర్‌కే నాయుడు (కిట్టు) ఛాయాగ్రహణం అందించగా, ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ కూర్పు బాధ్యతలు నిర్వహించారు. మల్లేశ్ షాలియోన్ యాక్షన్ కొరియోగ్రఫీ, రాజ్ పైడే నృత్య రీతులు సమకూర్చగా, తేజస్వి సజ్జా పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు. పక్కా యాక్షన్, మెలోడీ, భావోద్వేగాలు కలగలిపిన కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం నవంబర్ 20న ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## విజయదశమికే రణబాలి.. రిలీజ్‌పై క్లారిటీ




టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తోన్న చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ అక్టోబర్ 16 విడుదల కానుంది. ఇప్పుడికే విడుదలైన టీజర్ ఏందయ్యా సామీ ఫుల్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందించారు. దసరా బరిలో నిలిచిన ఈ మూవీ రిలీజ్ డేట్‌పై మైత్రి మూవీ మేకర్స్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. అక్టోబర్ 16న రణబాలి గ్రాండ్ రిలీజ్ కానుందని ప్రత్యేక పోస్టర్ పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ తిలకం పెట్టుకుని కనిపించారు. ఈ లేటేస్ట్ పోస్టర్ విజయ్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ సినిమాకు ఈ అజయ్, అతుల్ సంగీతమందించారు

## సందీప్ కిషన్ సిగ్మా.. ఐటమ్ సాంగ్ రిలీజ్



సందీప్ కిషన్ హీరోగా, ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించిన చిత్రం సిగ్మా. ఈ మూవీలో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన సినిమా గాంధీ జయంతి రోజున థియేటర్లలో సందడి చేయనుంది. ఇటీవలే సిగ్మా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి సులోచన అంటూ సాగే క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు కృష్ణ చైతన్య లిరిక్స్ అందించగా.. శృతి రంజని ఆలపించారు. ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు. . ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ ఈ చిత్రాన్ని కోస్తాంధ్ర, తెలంగాణలో విడుదల చేయనుండగా.. ఎన్ వీఆర్ సినిమా సీడెడ్‌లో రిలీజ్ చేస్తోంది. కాగా.. ఈ చిత్రంలో రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబు దాసన్, యోగ్ జాపీ కీలక పాత్రలు పోషించారు.

## అందం, టాలెంట్ ఉన్నా అదృష్టం కలిసిరావడం లేదు.. కాయాదు లోహర్‌కు వరుసగా మూడో షాక్?

చిత్ర పరిశ్రమలో అందం, అభినయం ఉన్నప్పటికీ సరైన విజయాలు దక్కాలంటే కొంత అదృష్టం కూడా కలిసి రావాల్సిందే. వరుసగా అవకాశాలు వస్తున్నా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోతే హీరోయిన్ల కెరీర్‌పై ఆ ప్రభావం పడుతుంది. ప్రస్తుతం యువ కథానాయిక కాయాదు లోహర్ కెరీర్ పరిస్థితి కూడా ఇలాంటి దశలోనే ఉందనే చర్చ టాలీవుడ్‌లో జరుగుతోంది. అస్సాంలో జన్మించిన కాయాదు లోహర్ పుణెలో చదువుకున్నారు. 2021లో విడుదలైన కన్నడ చిత్రం 'ముగిల్‌పేట'తో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైన ఆమె.. ఆ తర్వాత మలయాళంతో పాటు తెలుగు సినిమాల్లోనూ అవకాశాలు అందుకున్నారు. తెలుగులో శ్రీ విష్ణు హీరోగా నటించిన 'అల్లూరి' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అయితే భారీ అంచనాలతో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. సినిమాలో కయాదు తన అందం, నటనతో ఆకట్టుకున్నప్పటికీ.. ఆ సినిమా తర్వాత ఆమెకు వరుసగా పెద్ద అవకాశాలు దక్కలేదు. కొంత విరామం తర్వాత విశ్వక్ సేన్, అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వచ్చిన 'ఫంకీ'లో నటించారు. ఇందులో సినీ నిర్మాణ కుటుంబానికి చెందిన యువతిగా, తండ్రి బాధ్యతలను తీసుకుని స్వయంగా సినిమా నిర్మాణంలోకి అడుగుపెట్టే పాత్రలో కనిపించారు. కథలో సినీ నేపథ్యం ఉండటంతో పాటు నటనకు అవకాశం ఉన్న పాత్ర అయినప్పటికీ.. ఆ సినిమా కూడా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. దీంతో తెలుగులో కాయాదు నటించిన తొలి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకోలేకపోయాయి. అయితే ఆ పరాజయాలతో కయాదు వెనక్కి తగ్గలేదు. ఏకంగా నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్'లో అవకాశం దక్కించుకున్నారు. దీంతో ఈ సినిమా తన కెరీర్‌కు మంచి మలుపు అవుతుందని అభిమానులు, సినీ వర్గాలు భావించాయి. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆమె పాత్రపై మాత్రం భిన్నమైన చర్చ మొదలైంది. 'ది ప్యారడైజ్'లో కాయాదు సుబ్బు అనే యువతి పాత్రలో కనిపించారు. సినిమాల్లో హీరోయిన్ కావాలనే కలతో మద్రాస్ వెళ్లే ఆమెకు ఆశించిన అవకాశాలు దక్కవు. మరోవైపు తండ్రి చేసిన అప్పుల కారణంగా కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులు ఆమె జీవితాన్ని మరో మలుపు తిప్పుతాయి. తండ్రి పరువు నిలబెట్టేందుకు డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బీ గ్రేడ్ చిత్రాల్లో నటించే పరిస్థితికి ఆమె పాత్ర చేరుతుంది. అయితే ఈ పాత్రను తెరపై చూపించిన విధానంపైనే ప్రేక్షకుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో గ్లామర్‌ను ఎక్కువగా చూపించడం, తల్లి పాత్రతో కలిసి చిత్రీకరించిన సన్నివేశాలు, పాత్రలోని భావోద్వేగం కంటే కొన్ని వివాదాస్పద అంశాలే ఎక్కువగా చర్చకు రావడం వంటి విషయాలను నెటిజన్లు ప్రస్తావిస్తున్నారు. దీంతో కథలో కీలకమైన పాత్ర అయినప్పటికీ.. కాయాదు పాత్రకు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా సినిమా విజయం సాధించకపోయినా నటీనటుల పాత్రలకు మంచి పేరు వస్తే వారికి తదుపరి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. కానీ 'ది ప్యారడైజ్' విషయంలో కాయాదు పాత్రపై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా కనిపించడం ఆమె అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. ఇప్పటికే వరుసగా రెండు తెలుగు సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోకపోగా.. మూడో చిత్రంగా వచ్చిన 'ది ప్యారడైజ్'లోనూ పాత్రపై విమర్శలు రావడంతో కయాదు తదుపరి అడుగులపై ఆసక్తి నెలకొంది. అందం, ప్రతిభ ఉన్న ఈ యువ కథానాయికకు సరైన కథ, బలమైన పాత్ర లభిస్తే తనను తాను నిరూపించుకునే అవకాశం ఉంటుంది. ఇకపై ఆమె ఎలాంటి కథలను ఎంచుకుంటారు? ఎలాంటి పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు? అనేది ఆమె కెరీర్‌లో కీలకంగా మారనుంది.

